మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్


NAMASTHE HYDERABAD | తెలుగు దిన పత్రిక | RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | శనివారం | 01-11-2025 | సంపుటి : 14 | సంచిక :145 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Saturday | 01-11-2025 | Volume :14 | Issue:145 | Pages:8 | Cost : 3 |



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066






# వరంగల్ లో సీఎం పర్యటన

**హనుమకొండ, అక్టోబర్ 31 (నమస్తే హైదరాబాద్) :** మొంథా తుఫాన్ ప్రభావంతో 12 జిల్లాల్లో తీవ్ర నష్టం వాటిల్లిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రజలు ఎవరూ అధైర్యపడొద్దని.. అందర్నీ ఆదుకుంటామని భరోసా కల్పించారు. వర్షాలు తగ్గాయి కాబట్టి పంట నష్టాన్ని వెంటనే అంచనా వేయాలని అధికారులని ఆదేశించారు. ఇవాళ(శుక్రవారం) వరంగల్ జిల్లాలోని కాపువాడలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. వరద బాధితులతో మాట్లాడి భరోసా ఇచ్చారు. అలాగే, పోతననగర్‌లో ముంపు ప్రాంతాలని పరిశీలించారు. అనంతరం మీడియాతో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. మొంథా తుఫానుపై ఆస్తి, పంట నష్టం అంచనాలు చేసే సమయంలో ప్రజాప్రతినిధులను తీసుకెళ్లాలని సూచించారు. ఇన్‌చార్జ్ మంత్రులు, కలెక్టర్లతో నివేదికలు తయారుచేయాలని ఆదేశించారు. ప్రాణ నష్టం, పశు సంపద నష్టంపై నివేదికలు తెప్పించాలని ఆజ్ఞాపించారు. తుఫానుకి దెబ్బతిన్న రోడ్లపై నివేదికలు తెప్పించాలని ఆదేశించారు. అన్ని నివేదికలు సమీకరించి కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు రాబట్టాలని సూచించారు. తెలంగాణ ధనిక రాష్ట్రమని కేంద్ర ప్రభుత్వం వదిలేస్తే కుదరదని హెచ్చరించారు. క్లౌడ్ బరస్ట్‌లు భవిష్యత్‌లోనూ వస్తాయని తెలిపారు. వర్ష ప్రభావిత సమస్యలను అధిగమించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని దిశానిర్దేశం చేశారు సీఎం రేవంత్‌రెడ్డి.పూర్తి నివేదికలు వస్తే కేంద్ర ప్రభుత్వానికి పరిహారం కోసం రిక్వెస్ట్ పంపిస్తామని చెప్పుకొచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పాటు కేంద్ర నిధులు కూడా తెచ్చుకుందామని తెలిపారు. గతంలో కేంద్ర నిధులు వాడుకోలేదని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రతి రూపాయి వచ్చేలా రాష్ట్ర అధికారులు నివేదికలు తయారు చేయాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు, కలెక్టర్ల మధ్య సమన్వయం ఉండాలని ఆదేశించారు. శాఖల మధ్య సమన్వయం లేకపోతే నష్టం జరుగుతుందని చెప్పుకొచ్చారు సీఎం రేవంత్‌రెడ్డి.

పారిశుద్ధ్య కార్యక్రమాలు వెంటనే చేపట్టాలని ఆజ్ఞాపించారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున నష్టపరిహారం ఇస్తున్నామని ప్రకటించారు. పొలాల్లో ఇసుక మేటలు తొలగించేందుకు ఎకరాకు రూ.లక్ష అయినా ఇస్తామని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ భవనాలు, రోడ్లు, ఇండ్లు, పంటలు, పశువుల నష్టంపై పూర్తి నివేదిక కావాలని ఆదేశించారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి పూర్తిస్థాయి నష్టాన్ని అంచనా వేయాలని ఆజ్ఞాపించారు సీఎం రేవంత్‌రెడ్డి.

ప్రాణ నష్టం, పంట నష్టం, పశు సంపద, అన్ని శాఖలకు సంబంధించి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నష్టానికి సంబంధించి నివేదికలు తెప్పించుకోవాలని సూచించారు. ఇందుకు ప్రజాప్రతినిధుల సహకారం కూడా తీసుకోవాలని ఆదేశించారు. ప్రజాప్రతినిధులు తమ నియోజకవర్గాలకు సంబంధించి కలెక్టర్లకు రిపోర్ట్ ఇవ్వాలని సూచించారు. ప్రతి ఎకరానికి రూ.10 వేల చొప్పున పరిహారం అందజేస్తామని పేర్కొన్నారు. దెబ్బతిన్న ప్రతి ఇంటికీ రూ.15 వేల చొప్పున ఆర్థికసాయం అందజేస్తామని హామీ ఇచ్చారు. ఇండ్లు మునిగిన వారికి ప్రతీ ఇంటికి రూ.15 వేలు ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇండ్లు కోల్పోయి నిరాశ్రయులైన వారిని గుర్తించి వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

## తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్..
# బకాయిలు విడుదల..



**హైదరాబాద్, అక్టోబర్ 31 (నమస్తే హైదరాబాద్) :** తెలంగాణ ప్రభుత్వం మరో గుడ్ న్యూస్ చెప్పింది. ఉద్యోగుల బకాయిలతోపాటు పంచాయతీ రాజ్, ఆర్అండ్‌బీ శాఖకు సంబంధించిన అక్టోబర్ నెల పెండింగ్ బిల్లులు సుమారు రూ.1,031 కోట్లను విడుదల చేసింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ఆర్థిక శాఖ అధికారులు ఏకకాలంలో నిధులను విడుదల చేశారు. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో శుక్రవారం ఆర్థిక శాఖ అధికారులతో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇందుకు సంబంధించి పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. గత ప్రభుత్వ కాలం నుంచి పెండింగ్ లో ఉన్న ఉద్యోగుల బకాయిలను కాంగ్రెస్ సర్కార్ దశలవారీగా క్లియర్ చేస్తూ వస్తోంది. అందులో భాగంగా అక్టోబర్ నెలకు సంబంధించి ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలు రూ.712 కోట్లను రిలీజ్ చేశారు.రూ.10లక్షల లోపు పెండింగ్ బిల్లులను సైతం క్లియర్ చేయాలన్న సర్కార్ నిర్ణయంలో భాగంగా పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ శాఖకు సంబంధించి 46,956 బిల్లుల తాలూకు రూ.320 కోట్లను డిప్యూటీ సీఎం ఆదేశాల మేరకు అధికారులు రిలీజ్ చేశారు. రోడ్లు, భవనాల శాఖకు చెందిన రూ.10లక్షల లోపు విలువగల 3,610 బిల్లుల మొత్తం సుమారు రూ.95కోట్లను ఆర్థిక శాఖ అధికారులు విడుదల చేశారు. అదేవిధంగా పంచాయతీరాజ్, గ్రామీణ స్థానిక సంస్థలకు సంబంధించిన 43,364 బిల్లుల మొత్తం రూ.225 కోట్లనూ అధికారులు రిలీజ్ చేశారు.

## రెండేళ్లలోనే రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం భ్రష్టు పట్టించింది: కేటీఆర్



**హైదరాబాద్, అక్టోబర్ 31 (నమస్తే హైదరాబాద్) :** రెండేళ్లలోనే రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం భ్రష్టు పట్టించిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్ లో పలువురు

2 లో



2 లో

## ఎకరాకు రూ.10 వేలు కాదు.. రూ.50 వేలు పరిహారం ఇవ్వాలి

## అప్పుడు కేసీఆర్ చేసినట్లే..
### ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే చేస్తుంది



**హైదరాబాద్, అక్టోబర్ 31 (నమస్తే హైదరాబాద్) :** దేశంలో ప్రస్తుతం రికార్డు స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి జరుగుతోందని రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి తెలిపారు. దేశవ్యాప్తంగా 500 గిగావాట్ల ఉత్పత్తిలో 74 శాతం థర్మల్ పవర్ స్టేషన్ల ద్వారా ఉత్పత్తి అవుతోందని చెప్పారు. ప్రస్తుతం విద్యుత్ కేంద్రాల వద్ద 22 రోజులకు సరిపడా బొగ్గు నిల్వలు ఉన్నాయని వివరించారు. కేంద్ర ప్రభుత్వం పీఎం కుసుమ్ పథకం ద్వారా రైతులు తమ పొలాల్లోనే సోలార్ పంప్ సెట్లతో విద్యుత్ ఉత్పత్తి చేసుకోవచ్చని తెలిపారు. అలాగే, గృహ అవసరాల కోసం లక్షలాది కుటుంబాలు పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకుంటు న్నారని, ఉత్పత్తి అయిన విద్యుత్‌ను గ్రిడ్ కు అనుసంధానం చేసుకుని, విక్రయించుకునే వీలు కలుగుతుంద న్నారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయాలనే లక్ష్యంతో కనీస మద్దతు ధర ను భారీగా పెంచామని, యూరియా వంటి ఎరువుల ధరలు పెరిగినా కూడా సబ్సిడీ ధరకే రైతులకు అందిస్తున్నామని తెలిపారు.

**తెలంగాణకు కేంద్రం సహకారం**

తెలంగాణ రాష్ట్రానికి 450 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్లకు అనుమతి ఇచ్చామని, అలాగే 40 వేల సోలార్ రూఫ్‌టాప్ యూనిట్లు కేటాయిస్తున్నట్లు కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి చెప్పారని.. ఇందులో 20,000 యూనిట్లు మొదటి విడతలో ఇన్‌స్టాల్ చేస్తామని వివరించారు. రామగుండం ఎన్టీపీసీలో 4,000 మెగావాట్ల థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌ను దశలవారీగా నిర్మిస్తున్నామని తెలిపారు. మొదటి విడతలో రూ.12,000 కోట్లతో నిర్మించిన ప్రాజెక్టును ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2023లో ప్రారంభించారని, రెండో విడతలో 3800 మెగావాట్ల ప్రాజెక్టు పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. ఇందులో ఉత్పత్తి చేసే విద్యుత్ లో 80 శాతం తెలంగాణకే కేటాయింపులు ఉన్నాయని తెలిపారు. అయితే తెలంగాణ ప్రభుత్వం మొత్తం విద్యుత్ కొనుగోలు చేయకుండా మూడో వంతు మాత్రమే తీసుకుంటోందని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీపీసీ ఉత్పత్తి చేసిన మొత్తం విద్యుత్‌ను కొనుగోలు చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు.

**సోలార్ ప్రాజెక్టులు – పెట్టుబడులు**

ఎన్టీపీసీ ఆధ్వర్యంలో 100 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్లు పూర్తయ్యాయని, మరో 56 మెగావాట్ల సోలార్ ప్లాంట్లు

2 లో

# ఏ శాఖ ఇచ్చినా ఓకే: మంత్రి అజారుద్దీన్




**హైదరాబాద్, అక్టోబర్ 31 (నమస్తే హైదరాబాద్) :** తెలంగాణ మంత్రిగా కాంగ్రెస్ నేత అజారుద్దీన్ ఇవాళ(శుక్రవారం) ప్రమాణస్వీకారం చేశారు. ఈ మేరకు అజారుద్దీన్‌తో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు హాజరయ్యారు. మంత్రివర్గంలో అజారుద్దీన్ చేరికతో తెలంగాణ కేబినెట్ మంత్రుల సంఖ్య 16కి చేరింది. అయినా తెలంగాణ కేబినెట్‌లో ఇంకా 2 బెర్తులు ఖాళీగా ఉన్న విషయం తెలిసిందే..ఈ సందర్భంగా నూతన మంత్రి అజారుద్దీన్‌కి సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపి మంత్రివర్గంలోకి ఆహ్వానం పలికారు. ఈ మేరకు.. అజారుద్దీన్ మీడియాతో మాట్లాడారు. మంత్రి పదవి రావడం సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి, సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు పట్టించుకోవాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పారు. తనకు ఎవరి సర్టిఫికెట్ అవసరం లేదన్నారు.

2 లో

# సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి పురస్కరించుకొని రన్ ఫర్ యూనిటీ నిర్వహించిన ఎస్ హెచ్ ఓ బాలస్వామి







**ఘట్కేసర్ అక్టోబర్ 31 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో భారతదేశ ఉక్కుమనిషి అఖండ భారత నిర్మాత సర్దార్ వల్లభాయ్ పటేల్ 15వ జయంతిని పురస్కరించుకొని ఘట్కేసర్ ఇన్స్పెక్టర్ బాలస్వామి ఆధ్వర్యంలో ఉదయం ఏడు గంటలకు ఘట్కేసర్ బస్టాండ్ నుంచి శివ రెడ్డి గూడా వరకు రన్ ఫర్ యూనిటీ ప్రోగ్రాం ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాదాపుగా 50 మంది పాల్గొన్నారు, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఘట్కేసర్ వాకర్ అసోసియేషన్ మెంబర్స్, ఎన్ఎస్ఎస్ శ్రీనిధి ఇంజనీరింగ్ విద్యార్థులు, వివిధ కాలేజీల విద్యార్థులు, పాదయాత్రలో పాల్గొన్నారు. ఎస్సై ప్రభాకర్, ఎస్సై హీన, పోలీస్ స్టాఫ్, విచ్చేసినటువంటి వివిధ కాలేజీల విద్యార్థులకు, ఒకరు అసోసియేషన్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ఎస్హెచ్ఓ బాలస్వామి.

# మంత్రులతో మిరియాల ప్రీతం ఎన్నికల ప్రచారం



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** చందానగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకుడు మిరియాల ప్రీతం జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో పాల్గొన్నారు. ఎర్రగడ్డలో గడప గడప ప్రచార కార్యక్రమంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ, మంత్రి జూపల్లి కృష్ణారావు, టిపిసిసి జనరల్ సెక్రటరీ జగదీశ్వర్ గౌడ్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ తో కలిసి ఆయన ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మిరియాల ప్రీతం మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధిలో ప్రతి ఓటరు పాలుపంచుకోవాలి. అందుకే అంతా కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లోనూ వేగంగా అభివృద్ధి చెందుతోంది. ప్రజల అవసరాలను గుర్తించి, సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమైన పాత్ర ఉంది. ప్రతి ఓటు విలువైనదని, అభివృద్ధికి మద్దతుగా ఆశీర్వాదాన్ని భవిష్యత్‌లో కొనసాగించాలని కోరుతున్నామని అన్నారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక ప్రజలకు అభివృద్ధి పనుల ప్రాధాన్యతను వివరించారు. ప్రజలకు పార్టీలో భాగస్వామ్యం కావాల్సిన అవసరాన్ని తెలిపారు. అభివృద్ధి పథంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందున్నదని, ప్రజాప్రయోజనాలకు కట్టుబడి ఉంటామని హామీ ఇచ్చారు.

# పౌర హక్కుల దినోత్సవ అవగాహన సదస్సు పాల్గొన్న దిక్కు నాథ్ నాయక్, ఆర్ఐ కావ్య




**పోచారం అక్టోబర్ 31 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజీగూడ ఎస్టీ కమిటీ హాల్లో నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవం అవగాహన కార్యక్రమాన్ని ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ తాల్కరాముల ఆధ్వర్యంలో నిర్వహించినారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాబీజేపీ ఎస్టీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు తమిళనాడు రాష్ట్ర ఇంచార్జ్ బిక్కునాథ్ నాయక్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కావ్య హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షెడ్యూల్డ్ కులాలు షెడ్యూల్ తెగల పట్ల వివక్షత చూపించిన వారికి ఆరు మాసాల కారాగార శిక్ష 500 రూపాయలు జరిమానా విధించబడుతుందని అంటరానితనాన్ని పారదో ళాలని ఇలాంటి అవగాహన సదస్సుల ద్వారా ప్రతి ఒక్కరికి ఈ మెసేజ్ అందే విధంగా మన వంతు ప్రయత్నం చేయాలని భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని ఆర్టికల్స్ ద్వారా ఎస్సీ ఎస్టీలకు రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు మనం సాధించుకోవాలని మన పిల్లలను మంచి చదువులు చదివించి వారు ఉన్నత స్థానంలో ఉండేలాగా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉన్నది ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో పోచారం జిపిఓ సత్యనారాయణ, పోచారం బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు సురేష్ నాయక్, డి తావు నాయక్ మున్సిపల్ వర్క్ సూపర్వైజర్, తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే గాంధీ



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** కొండాపూర్ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్ కాలనీ కి చెందిన సుజాత అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోగా ముఖ్య మంత్రి సహాయ నిధి సిఎంఆర్ఎఫ్,ఎల్ఓసి ద్వారా మంజూరైనరూ. 2,70,000 ఆర్థిక సహాయానికి సంబందించిన సిఎంఆర్ఎఫ్,ఎల్ఓసిమంజూరు పత్రాన్ని బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని అన్నారు. ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాయినేని చంద్రకాంత్ రావు , బ్రిక్ శ్రీనివాస్, గోపాల్, లింగం, సత్యనారాయణ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు నష్టపోయిన రైతాంగానికి ఎకరానికి 40 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలి.- సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్




**తిరుమలగిరి అక్టోబర్ 31 నమస్తే హైదరాబాద్ ప్రతినిధి** మెంథో తుఫాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన పంటలను సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ అధ్వర్యంలో ఈ రోజు ఆత్మకూర్(ఎస్) మండలం నెమ్మికల్ గ్రామంలో పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పేర్ల నాగయ్యలు మాట్లాడుతూ జిల్లాలో అనేకచోట్ల కోతకొచ్చిన వరి పొలాలు నేలపాలైనాయని, కుటుంబం మొత్తం ఆరుగాలం కష్టపడి పంటలు పండిస్తే, తమ అప్పులు తీరుతాయని, ఆశపడ్డ రైతాంగానికి నిరాశ మిగిలింది అన్నారు. చేతికందిన పంట నేల పాలవడంతో అప్పులకు వడ్డీలు కూడా చెల్లించలేని పరిస్థితి ఏర్పడింది అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు నష్టపోయిన రైతులకు ఎకరానికి 10000 చెల్లిస్తాం అనడం హాస్యాస్పదం అన్నారు. ప్రభుత్వం ఇస్తానన్న 10000 కనీసం కూలీలకు కూడా సరిపోని పరిస్థితి ఉందన్నారు. పాలకులకు రైతాంగం పట్ల నిర్లక్ష్యానికి ఇదొక మచ్చుతునక అన్నారు. ఐకెపి కల్లాలలోని వడ్లు, వర్షం తోటి చేలోనే నేలకొరిగిన పంట మొత్తం మొలకలు ఎత్తినాయని ఆవేదన చెందారు. నష్టపోయిన రైతాంగానికి ఎకరానికి 40 వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్, టియుసిఐ జిల్లా అధ్యక్షులు గొడ్డలి నర్సయ్య, పార్టీ డివిజన్ నాయకులు నవీన్ రెడ్డి, లచ్చిరెడి, మల్లారెడ్డి,లింగయ్య, గుండాల శివ, పిచ్చి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలగిరిలో ఘనంగా ఇందిరా వర్ధంతి



**తిరుమలగిరి అక్టోబర్ 31 నమస్తే హైదరాబాద్ ప్రతినిధి** తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద శుక్రవారం నాడు భారత దేశ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై నరేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమీలాల్ మున్సిపల్ అధ్యక్షులు పేరాల వీరేష్ మీడియా ఇన్చార్జి కందుకూరు లక్ష్మయ్య సీనియర్ కాంగ్రెస్ నాయకులు వంగాల డానియల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మూల రవీందర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు సుంకరి జనార్ధన్ ఫతేపురం సుధాకర్ రాము గౌడ్, గూగులోతు సుధాకర్ గజ్జి లింగయ్య మెతుకు నరసింహ భాస్కర్ నాయక్ కన్నెబోయిన మల్లయ్య యాదవ్ హీరు నాయక్ రవి నాయక్ కొమ్ము ప్రవీణ్ తదితరులు ఇందిరా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు

# వర్షాల వల్ల తీవ్రంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

## వరికి 50వేలు పత్తికి లక్ష రూపాయలు నష్టపరిహారం అందించాలి రాష్ట్ర ప్రభుత్వం

## ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)** మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు, దేవరుప్పుల మండల వ్యాప్తంగా ఇటీవల కురిసిన వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ మాట్లాడుతూ. ఇటీవల కురిసిన వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలంటూ. రైతులు పండించిన పంటకు బోన రైతులు పండించిన పంటకు బోనస్ చెల్లించాలని. ఇటీవల కురిసిన వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేశారు. ఇటీవల కురిసిన వర్షాలతో ఎకరానికి వరికి 50 వేల రూపాయలు. పత్తికి లక్ష రూపాయలు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో. బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేష్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, మండల అధికారి ప్రతినిధి హనుమంతు, పిఎసిఎస్ డైరెక్టర్ కొత్త జలంధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మలిపెద్ది శ్రీనివాస్ రెడ్డి, చింత యాదగిరి, తీగల సత్తయ్య, బాష్పాక అబ్బయ్య, జోగు సోమనర్సయ్య ,జేరిపోతుల సాయిలు, కత్తుల సుధాకర్, మేడ విద్యాసాగర్, బానోతు రాజన్న, అజ్మీర్, రమేష్, గండి పెల్లి యాకయ్య, అబ్బాయిలు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు,కార్యక్రమంలో, పాల్గొన్నారు,

# పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న ఆకుపాటి వెంకటేష్

**నమస్తే హైదరాబాద్)** అయ్యవారి గ్రామం నందు టెంకం ప్రసాద్ యాదవ్ మేనకోడలు ఆవుల దుర్గ లక్ష్మి, పామూరు టౌన్ స్థానిక అనిల్ గార్డెన్స్ నందు పోలేపల్లి సిద్ధయ్య కుమార్తె శిరీష వివాహ వేడుకలో ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ పాల్గొని నూతన వధువులను ఆశీర్వదించారు . ఈ ఎంపీటీసీ నాయబ్ రసూల్ , నీరుకట్టు రసూల్ , గద్దె సుధాకర్, ఇండ్ల నరసింహ రావు,తాటిపత్రి మాలిద్రి రెడ్డి,తాళ్లపల్లి వెంకటీ తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

**ఘట్కేసర్ అక్టోబర్ 31(నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో శనివారం (01.11.2025) ఘట్కేసర్ ఏఈ యశ్వంత్ తెలిపిన ప్రకారం మధ్యాహ్నం 14.00 నుంచి 17.00 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, ఔషపూర్. పోచారం మున్సిపల్ పరిధిలో శనివారం (01.11.2025) నారపల్లి ఏఈ ప్రదీప్ తెలిపిన ప్రకారం ఉదయం 11.00 నుంచి 11.30 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, సప్తగిరి కాలనీ, సత్తిరెడ్డి ఏజిఎల్ బావి, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, వెంకటాద్రి టౌన్షిప్, చౌదరిగుడ, విజయపురి కాలనీ, శివాజీ నగర్, ఓయూ కాలనీ, మహాలక్ష్మి పురం, సప్తగిరి కాలనీ, సురేందర్ రెడ్డి కాలనీ, బాబా నగర్, గణేష్ నగర్, నారపల్లి, చౌదరిగుడా, సుప్రభాత్ టౌన్షిప్, ఓయూ కాలనీ, గుర్రంలో ఎక్స్ రోడ్, సదాశివ నగర్, శివాజీ నగర్, యాదాద్రి కాలనీ, రామాలయం కాలనీ . మధ్యాహ్నం 11.30 నుంచి 12:00 వరకు ఆర్ జి కే బ్లాక్, ఆర్ఎన్ఆర్ హైట్స్, మయూరి డెవలపర్స్, సాయి నగర్, ఎమరెల్డ్ హైట్స్, సూర్య నగర్, డాక్టర్ ప్రకాష్ రావు నగర్, అన్నోజిగూడ. విద్యుత్ అంతరాయం కి చింతిస్తూ, ప్రజలు సహకరించగలరు.

# అకాల వర్షాలతో రైతులకు తీవ్ర నష్టం

## తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి -పల్ల సుందర్ రాంరెడ్డి



**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండల బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పల్ల సుందర్ రాంరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ. గత మూడు రోజుల క్రితం వచ్చిన వర్షాలకు దేవరుప్పుల మండల వ్యాప్తంగా అకాల వర్షాలతో వరి చేను పత్తి చేను నీట మునిగి రైతులు ఆగమయ్యారు. చేతికొచ్చిన పత్తి పంట అకాల వర్షం వల్ల రైతును నష్టం పరిచింది. ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి వచ్చే సమయానికి వర్షం వల్ల నష్టం జరిగింది. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటచేలను పరిశీలించి రైతులకు తగిన న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన అదనపు కలెక్టర్



**తిరుమలగిరి అక్టోబర్ 31 నమస్తే హైదరాబాద్** ప్రతినిధిసూర్యాపేట అదనపు కలెక్టర్ సీతారామ్ రావు తిరుమలగిరి మండలం లోని రాజన్న కొక్య నాయక్ తండా మరియు తొండ గ్రామాలలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను డిర్ డి వో, డి సీ ఎస్ వో తహసీల్దార్ తిరుమలగిరి గారితో కలిసి వర్షం వలన తడిసిన ధాన్యము రాశుల ను పరిశీలించి నారు, తడిసిన ధాన్యము మరియు తేమ శాతం వచ్చిన ధాన్యం ను వెంటనే కాంటాలు వేసి మిల్లు శ్రీ సాయిరాం రైస్ మిల్లు సూర్యాపేట కు పంపవలసినదిగా ఆదేశించారు వీరి వెంట పీడీ అప్పారావు, జిల్లా పౌర సరఫరాల అధికారి మోహనబాబు, పంచాయతీ అధికారి యాదగిరి తహసీల్దార్ హరిప్రసాద్ ఏవో నాగేశ్వర్ రావు, ఎంపీడీఓ లాజర్ సీసీ నాగయ్య జీపీవో మధుసూదన్, నాగలక్ష్మి డీటీ లు రాజశేఖర్, శ్రీధర్ రెడ్డి లతో నిర్వాహకులు పాల్గొన్నారు

# తిరుమలగిరిలో రన్ ఫర్ యూనిటీ



**తిరుమలగిరి అక్టోబర్ 31 నమస్తే హైదరాబాద్ ప్రతినిధి** పోలీసు అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా తిరుమలగిరి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు తిరుమలగిరిలో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా నాగారం సిఐ నాగేశ్వరరావు తిరుమలగిరి ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తిరుమలగిరి తెలంగాణ చౌరస్తా నుండి ప్రారంభమై ఫాతిమా స్కూల్ నుండి తిరుమలగిరి పోలీస్ స్టేషన్ వరకు నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించామని అన్నారు అలాగే ఈ వారోత్సవాల్లో భాగంగా రన్ కార్యక్రమాన్ని నిర్వహించామని వారు చెప్పారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందితో పాటు వివిధ పార్టీల నాయకులు యువజన సంఘాలు విద్యార్థి సంఘాలు పాల్గొన్నారు

# జూబ్లీహిల్స్ లో బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ని గెలిపించండి:గోపాల్ గౌడ్ పోతగాని





**జూబ్లీహిల్స్, అక్టోబర్ 31 ( నమస్తే హైదరాబాద్)** జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నేపథ్యంలో బోరబండ డివిజన్ పరిధిలో గడప గడపకు ప్రచార కార్యక్రమంలో భాగంగా బూత్ నంబర్ 314 లో జరిగిన పాద యాత్రలో ముఖ్య అతిధిగా మాజీ శాసనసభ్యులు ధర్మారావు, రామంతపూర్ కార్పొరేటర్ శ్రీవాణి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జ్,మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ , బోరబండ డివిజన్ అధ్యక్షుడు వెంకటేష్ మంజులవాణి,కళావతి లావణ్య, గీత, లక్ష్మి,బూత్ అధ్యక్షులు అభిషేక్ నాయక్ మరియు డివిజన్ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోతగాని గోపాల్ గౌడ్ మాట్లాడుతూ లంకల దీపక్ రెడ్డి విజయం ఖాయమని పేర్కొన్నారు. ప్రచారానికి విశేష స్పందన లభిస్తుందని పేర్కొన్నారు.

# ఆవే మరియ పాఠశాలలో విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసిన విజ్ఞాన ప్రదర్శన





**ఉప్పల్, అక్టోబర్ 31( నమస్తే హైదరాబాద్)** రామంతపూర్ లోని ఆవే మరియ పాఠశాలలో విజ్ఞాన ప్రదర్శన ఘనంగా నిర్వహించబడింది. సృజనాత్మకత, శాస్త్ర తత్వం మరియు మానవ మేధస్సు మేళవించిన విజ్ఞాన ప్రదర్శనకు పాఠశాల వేదిక అయింది. “కనెక్టింగ్ ఐడియాస్ క్రియేటింగ్ అవర్ ఫ్యూచర్” అను ఆలోచనత్మక అంశంతో విజ్ఞాన ప్రదర్శన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైదరాబాద్ ఆర్చ్‌డయోసిస్ ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు కార్డినల్ పూల అంథోని, ఉపాధ్యక్షులు ఎరువ బాలశౌరెడ్డి, ప్రఖ్యాత శాస్త్రవేత్త ( సి ఎస్ ఐ ఆర్) లింగయ్య నగరపు ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు. అతిథులు మాట్లాడుతూ.. ఈ తరహా విజ్ఞాన ప్రదర్శనలు విద్యార్థులలోని “జిజ్ఞాస, సృజనాత్మకత, అన్వేషణ శక్తులను మేల్కొల్పే అద్భుత వేదికలు” అని వారు
అభివర్ణించారు. ఇలాంటి విజ్ఞాన ప్రదర్శనలు పాఠశాలలో పాఠ్యపుస్తకాలకు మించి ఆలోచించే సంస్కృతిని తీసుకుని వస్తాయి. ఉపాధ్యాయులు “మార్గదర్శకులై”. విద్యార్థులు “ఆవిష్కర్తలై”. తరగతి గదులు “పరిశోధన కేంద్రాలు” గా మారుతాయి. విజ్ఞానానికి అంకితమైన ఈ ప్రయత్నాలు పిల్లల మనసులో శాస్త్ర జ్యోతిని వెలిగిస్తాయి. అంతేకాకుండా విద్యార్థులలో టీం వర్క్, ప్రదర్శన నైపుణ్యం, సాంకేతిక అవగాహన వంటి నైపుణ్యాలు వృద్ధి చెంది భవిష్యత్తులో దేశాన్ని ముందుకు నడిపే “శాస్త్రవేత్తల తరం” సిద్ధమవుతుంది. అని విద్యార్థులలో దాగిన మేధస్సును మెరుగుపరిచేందుకు మా ఆవే మరియ పాఠశాల ఎల్లప్పుడు ముందడుగులో ఉంటుంది అని ప్రధానోపాధ్యాయులు కూరపాటి జయప్రతాప్ తెలుపుతూ ఈ కార్యక్రమాని విజయవంతం చేయడానికి విచ్చేసిన ముఖ్య అతిథులకు, ఉపాధ్యాయ ఉపాధ్యాయినీ బృందానికి, విద్యార్థులు మరియు తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# ఐక్యతా పరుగు - జాతీయ ఐక్యతా దినోత్సవం






**ఉప్పల్, అక్టోబర్ 31 ( నమస్తే హైదరాబాద్):** జాతీయ ఐక్యతా దినోత్సవం సందర్భంగా లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కాలేజ్ (ఎల్ఎఫ్‌డీసీ) ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో “ఐక్యతా పరుగు ” కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం దేశానికి ఐరన్ మాన్‌గా పేరుగాంచిన సర్దార్ వల్లభభాయి పటేల్ జయంతి పురస్కరించుకుని నిర్వహించబడింది. కార్యక్రమానికి డైరెక్టర్ రేవ్. బ్రదర్ జాన్ కల్లరకల్, ప్రిన్సిపాల్ పి. జయంతి రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. ఎం. ప్రశాంత్, నవీన్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పి. జయంతి రెడ్డి అందరికీ “రాష్ట్ర ఐక్యతా దినోత్సవ ప్రతిజ్ఞ” చేయించి, దేశ సమైక్యత మరియు సమగ్రతను కాపాడే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. తదుపరి, లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కాలేజ్ నుండి ఉప్పల్ వరకు ఐక్యతా పరుగు నిర్వహించారు. ఈ పరుగు ద్వారా విద్యార్థులు ప్రజల్లో ఐక్యత, దేశభక్తి, సమైక్యత, సౌభ్రాతృత్వం వంటి విలువలను ప్రచారం చేశారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు దేశ సమైక్యతకు సంబంధించిన నినాదాలు చేస్తూ, సందేశాత్మక ప్లకార్డులు ప్రదర్శించారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా పాల్గొన్న వారంతా “ఏక భారత్ %-% శ్రేష్ఠ భారత్” స్ఫూర్తిని ప్రతిబింబించారు.

# మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బన్నాల ప్రవీణ్



**ఉప్పల్, అక్టోబర్ 31( నమస్తే హైదరాబాద్):** చిల్కానగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, చిల్కానగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ జన్మదినాన్ని పురస్కరించుకొని వారి నివాసంలో వారికి శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కొండల్ రెడ్డి, కోకొండ జగన్,మాస
శేఖర్,హనీఫ్,ఫరూక్,షఫీ,సుందర్,బాలు ,బంటి తదితరులు పాల్గొన్నారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ప్రవీణ్ ఆకాంక్షించారు.

# మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అజారుద్దీన్ కు శుభాకాంక్షలు తెలిపిన గడ్డం రవికుమార్



**ఉప్పల్, అక్టోబర్ 31 ( నమస్తే హైదరాబాద్):** రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అజారుద్దీన్ ను రాష్ట్ర యూత్ కాంగ్రెస్ మాజీ కార్యదర్శి, ఉప్పల్ నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రవికుమార్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గడ్డం రవికుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మైనార్టీలకు సమైక్యస్థానం ఈ సందర్భంగా గడ్డం రవికుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మైనార్టీలకు సముచిత కల్పించారని అభిప్రాయపడ్డారు. అజారుద్దీన్ కు ముఖ్యమైన శాఖను అప్పగించాలని గడ్డం రవికుమార్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అధిష్టాన వర్గానికి విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా ఏ ఐ టి యు సి 106 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):** మేడిపల్లి మండలం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇందిరానగర్ చౌరస్తాలో ఏఐటీయూసీ 106 ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి అంగన్వాడి వర్కర్స్ రాష్ట్ర నాయకురాలు పారిజాన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా మేడిపల్లి మండల సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రచ్చ కిషన్ హాజరైనారు. ఏఐటియుసి మండల కార్యదర్శి దండు రమేష్ ఏఐటియుసి జండాను ఎగరవేసినారు ఈ కార్యక్రమమును ఉద్దేశించి రచ్చ కిషన్, తండు రమేష్ మాట్లాడుతూ కార్మిక హక్కుల సాధనలో ఏఐటీయూసీ విశేష కృషి చేసిందని అన్నారు.1920 వ సంవత్సరంలో ఆవిర్భవించిన తర్వాత అనేక కార్మిక చట్టాలు వచ్చాయని 1921లో ప్రాక్టీస్ యాక్టుకు సవరణ చేయించుకున్నాము. అలాగే 1923 కార్మిక నష్టపరిహార చట్టం, 1926లో ట్రేడ్ యూనియన్ రిజిస్ట్రేషన్ యాక్ట్ సవరణ చేయించుకున్నామని తెలియజేశారు. కార్మిక వర్గ హక్కుల కోసమే గాక దేశ స్వాతంత్రంలో కోసం అనేక పోరాటాలు చేసిందన్నారు. ఆ తర్వాత ఆధునిక భారతదేశ నిర్మాణం కోసం అద్వితీయమైన కృషిచేసి అసాధారణ త్యాగాలు బలిదానాలు, పోలీస్ దాష్టికాలు, పెట్టుబడిదారుల గుండాల దాడులు, యావత్ జీవిత శిక్షలు, మరణ దండలతో ఏఐటీయూసీ చరిత్ర యావత్ ఎరుపెక్కిందన్నారు. కోట్లాది మంది కార్మికవర్గ గొంతుకగా వారి గుండెల్లో స్థానం సంపాదించుకుందని తెలియజేశారు. మేడిపల్లి మండలం సిపిఐ పార్టీ మండల కౌన్సిల్ సభ్యులు జి నాగరాజు, ఎండి అన్వర్, బి ఐలయ్య, కే ప్రమీల, ఆండాలు, ఇస్తారి, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ నాయకులు ఎన్ ధనలక్ష్మి, జే మనోహర, డి కృష్ణకుమారి, కే కుమారి, పి సుశీల తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నూజివీడు మండలం బత్తుల వారిగూడెంలో పారిశుధ్య పనులు

ఏలూరుసిటీ, అక్టోబరు 31. తుఫాన్ సహాయక చర్యలు నిమిత్తం ముంద స్తుగానే ఎక్స్కవేటర్లు, చెట్లు కట్ చేసే మిషన్లను రెవెన్యూ డివిజనల్ కేంద్రాలు, జాతీయ రహదారిపై ఉంచారు. తుఫాన్ సమయంలో వీచిన పెనుగాలులకు జిల్లాలో 33 కేవీ విద్యుత్ స్తంభాలు, 11 కేవీ విద్యుత్ స్తంభాలు 90 వరకు, విద్యుత్ స్తంభాలు 123 నేలకూలాయి. గంట నుంచి రెండు గంటల్లోనే కొత్తవాటిని ఏర్పాటు చేసి విద్యుత్ సౌకర్యాన్ని పునరుద్ధరించారు. రోడ్లపై పడిన చెట్లను ఆర్అండ్బీ శాఖ చెట్లు కట్ చేసే యంత్రా లతో తొలగించి రవాణా సౌకర్యాలకు ఆటంకం లేకుండా చేశారు. వర్షాల అనంతరం ఆయా గ్రామాల్లో డ్రెయిన్లలో మురుగు నిల్వ లేకుం డా, రోడ్లపై చెత్త నిల్వలేకుండా పంచాయతీ, మునిసిపల్ అధికారులు పారిశుధ్య పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టారు. కాల్వలు, మైన ర్ ఇరిగేషన్ చెరువులు, వాగులకు పడిన గండ్లు పూడ్చడం, గట్లు పటిష్టం చేసే పనులను చేపట్టారు.

జిల్లాలో 93 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి 3,422 మందిని తరలించి వారికి భోజన, వసతి సదుపాయాలు కల్పిం చారు. జిల్లాలో 148 వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలందించారు. తుఫా న్ బా?ధితులకు 25 కేజీల బియ్యం, కేజీ కందిపప్పు, కేజీ పంచదార, కేజీ వంటనూనె, రెండు రకాల కూరగాయలు కేజీ చొప్పున, 30 టన్నుల బియ్యం, 10 టన్నుల నిత్యావసర వస్తువులు, మూడు టన్నుల కూరగాయలు అధికారులు అందజేశారు. తుఫాన్ బాధితు లకు ప్రతి వ్యక్తికి రూ.వెయ్యి చొప్పున ఆర్థిక సాయం అందించారు. ఈ మేరకు మొత్తం రూ.34.22 లక్షలు అందజేశారు.

రూ.72.26 లక్షలు నష్టం

మొంథా తుపాను అనంతరం సహాయక చర్యలపై జిల్లా ఇన్చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్, జిల్లా ప్రత్యేకాధికారి కాంతీలాల్ దండే, కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశాల మేరకు అధికారులు తుఫాన్ నష్టాలపై ప్రాథమిక అంచనాలు తయారు చేశారు. ఆ ప్రకారం విద్యుత్, రోడ్లు, ఇళ్లు దెబ్బతిన్న కారణంగా రూ.72.26 లక్షలు నష్టం వాటిల్లినట్టు పేర్కొ న్నారు. జిల్లాలో 24 ఇళ్లు దెబ్బతిన్నాయి.

వీడని భారీ వర్షాలు

మొంథా తుఫాన్ తీరం దాటినా జిల్లాలో గురువారం తెల్లవారుజామున దాదాపు నాలుగు గంటల పాటు ఏజెన్సీ ప్రాంతంలో భారీ ఈదురుగాలులతో కుండపోతగా వర్షం కురిసింది. కొండవాగులు పొంగడంతో పలు గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. పోలవరం, బుట్టాయిగూడెం మండలాలతో పాటు జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం, లింగ పాలెం, కామవరపుకోట మండలాల్లో భారీ వర్షం కురిసింది. గత 24 గంటల్లో జిల్లాలో అత్యధికంగా పోలవరం మండలంలో 94.4 మిల్లీ మీటర్లు వర్షపాతం నమోదు కాగా జిల్లాలో సరాసరి వర్షపాతం 18.6 మి.మీ నమోదైంది. బుట్టాయిగూడెం 89.6, జంగారెడ్డిగూడెం 83.4, కొయ్యలగూడెం 63.8, లింగపాలెం 44.6, కామవరపుకోట 39.8, జీలుగుమిల్లి 22, చింతలపూడి 14.6, ముసునూరు 9.6, టి.నరసాపురం 8.2, ద్వారకాతిరుమల 7.4, భీమడోలు 7.2, చాట్రాయి 5.8, కలిదిండి 5.2, నూజివీడు 4.6, కుక్కునూరు 4.4, ఆగిరిపల్లి 4.2, వేలేరుపాడు 4, పెదవేగి 3.8, కైకలూరు 1.6, దెందులూరు 1.2, ఏలూరు అర్బన్ 1.2, ముదినేపల్లి 0.4 మి.మీ వర్షపాతం నమోదైంది.

శానిటేషన్, పంట నష్టాల సేకరణపై దృష్టి సారించాలి

జిల్లాలో శానిటేషన్, పంట నష్టాల సేకరణపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో తుఫాన్ అనంతరం సహాయక చర్యలపై రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ కార్యదర్శి , తుఫాన్ సహాయక కార్యక్రమాల పర్యవేక్షణ జిల్లా ప్రత్యేకాధికారి కాంతిలాల్ దండే, జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, జిల్లా అ?ధికారులతో మంత్రి గురువారం టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. మంత్రి మాట్లాడుతూ తుఫాన్ అనంతరం భారీ వర్షాల కారణంగా వరదనీరు ఎక్కడా నిల్వ లేకుండా చూడాలన్నారు. తాగునీరు ఎక్కడా కలుషితం కాకుండా చూడాలని, ఎక్కడా అపరిశుభ్ర వాతావరణం లేకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని, దోమలు పెరగకుండా ఫాగింగ్ చేయించాలన్నారు. అంటు వ్యా?ధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తుఫాన్ కారణంగా పంట నష్టపోయినవారి వివరాలు సేకరించాలన్నారు. దెబ్బతిన్న రోడ్లకు సంబంధించి స్వల్ప, దీర్ఘకాలిక మరమ్మతులపై నివేదిక సమర్పించాలని, స్వల్పకాలంలో చేయాల్సిన రోడ్డు మరమ్మతులను తుఫాన్ నిధుల నుంచి చేపట్టాలన్నారు. జేసీ అభిషేక గౌడ, డీఆర్వో వి.విశ్వేశ్వరరావు, నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, ఆర్డీవోలు అచ్యుత్ అంబరీష్, రమణ, వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక, మత్స్యశాఖ, రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్, ఏపీఈపీడీసీఎల్, వైద్య ఆరోగ్యశాఖ తదితర శాఖల అ?ధికారులు, తహసీల్దార్లు , ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ కాలువలకు మహర్దశ



**నమస్తే హైదరాబాద్, సెప్టెంబర్ 31 (ధర్మసాగర్)** హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రములో డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులు వేగం అధికారుల చొరవతో గ్రామ ప్రజల్లో ఆనందం నింపుతోంది. పాత కాలువలు మూసుకుపోవడం, మురుగునీరు నిల్వ ఉండడం వలన దీర్ఘకాలంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఇప్పుడు కొత్త డ్రైనేజీ కాలువలతో ఆ సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరకనుంది. ఈ పనులను జిల్లా పంచాయతీ రాజ్ అధికారి, కార్యదర్శి, గ్రామ సిబ్బంది ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రజల సహకారంతో గ్రామం మరింత శుభ్రంగా, ఆరోగ్యంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని అధికారులు ప్రవీణ్ కుమార్ హామీ ఇచ్చారు.

ధర్మసాగర్ అభివృద్ధి దిశగా మరో ముందడుగు వేస్తుందని గ్రామపంచాయతీ అధికారులు తెలిపారు

## నేటి నుండి ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లక్ష దీపోత్సవం





**ఉప్పల్, అక్టోబర్ 31 ( నమస్తే హైదరాబాద్):** శ్రీ విశ్వావసు నామ సంవత్సర కార్తీక మాసాన్ని పురస్కరించుకొని ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నవంబర్ 1వ తేదీ శనివారం నుండి 5వ తేదీ బుధవారం వరకు ప్రతిరోజు సాయంత్రం ఐదు గంటలకు లక్ష దీపోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మేకల మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఉప్పల్ భగవత్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్లాట్ నెంబర్ 203, కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో లక్షదీపోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

నవంబర్ 1వ తేదీ శనివారం సాయంత్రం గణపతి పూజ, రుద్రాభికేశం, విష్ణు సహస్రనామ పారాయణం, దీపార్చన 2 వ తేదీ సాయంత్రం రుద్రాభికేశం, లలిత సహస్రనామ పారాయణం, దీపార్చన 3వ తేదీ రుద్రాభికేశం, సహస్రనామ బిల్వార్చన, దీపార్చన 4 వ తేదీ సాయంత్రం రుద్రాభికేశం, దీపార్చన 5వ తేదీ సాయంత్రం పార్వతి పరమేశ్వర కళ్యాణం, దీపార్చన ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆయన విజ్ఞప్తి చేశారు. బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి చే : 02-11-20258 అనుగ్రహ భాషణం,

శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామీజీ చే తేది: 03-11-2025 రోజున అనుగ్రహ భాషణం ఉంటాయని మేకల మధుసూదన్ రెడ్డి తెలిపారు.

## సిల్ట్ తొలగింపు అక్రమాల పై విజిలెన్స్ విచారణ చేయాలి..



**నమస్తే హైదరాబాద్)**కొండపల్లి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం శుక్రవారం నాడు విమర్శలు ప్రతివిమర్శలతో జరిగింది. డ్రైన్లలో సిల్ట్ తొలగింపులో అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు వచ్చాయని, దాని పై విజిలెన్స్ విచారణ చేయాలనీ కౌన్సిల్ సమావేశంలో వైసీపీ పక్ష నేత గుంజ శ్రీను డిమాండ్ చేశారు. అధికార పార్టీ వైస్ చైర్మన్ అక్రమాల పై చేసిన ఆరోపణలు మీడియాలో కూడా ప్రచారం అయ్యాయి అని, వాస్తవమో కాదో తెలియజేయాల్సిన బాధ్యత మున్సిపాలిటీ పాలక వర్గం పై ఉందని పేర్కొన్నారు. ఒక అధికారి ఇంచార్జ్ గా ఉన్న సమయంలోనే ఈ అక్రమాలు జరిగినట్లు కూడా తెలుస్తోందనీ ఆరోపించారు. మున్సిపాలిటీ లో జరుగుతున్న కొన్ని పనుల్లో కూడా అవినీతి ఆరోపణలు వస్తున్నాయని వాటి పై కూడా స్పందించాలని కోరారు. విచారణ చేపిస్తే నిజాలు ప్రజలకు తెలుస్తాయని అన్నారు. దీని పై స్పందించిన మున్సిపల్ చైర్మన్ చిట్టిబాబు అక్రమాలు జరగలేదని, ఆరోపణల్లో వాస్తవం లేదని, కౌన్సిల్ సమావేశం లో స్పష్టత ఇస్తూ ఏ విచారణకైనా సిద్దమేనని స్పష్టం చేశారు.

## హైడ్రా ఎంట్రీ తో 4000 గజాల పార్కు స్థలానికి మోక్షం



**పోచారం అక్టోబర్ 31 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని డాక్టర్స్ కాలనీలో నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ వ్యక్తులు ఆక్రమించుకున్న 4000 గజాల పార్కు స్థలాన్ని విడిపించమని కాలనీవాసులు అధికారులతో లిఖితపూర్వకంగా వినతి పత్రం ఇచ్చిన, ఎలాంటి ప్రయోజనం లేకపోవడంతో, కాలనీవాసులు హైడ్రాను సంప్రదించడం జరిగింది. హైడ్రాధికారులు కాలనీ వాళ్ళు ఇచ్చిన ఫిర్యాదు మేరకు 4000 గజాల స్థలాన్ని సంబంధించిన పత్రాలను పరిశీలించి పార్కు స్థలాన్ని కబ్జా చేసినటువంటి వారికి స్థలం వారిది కాదని తేల్చి, అక్కడ జరిగిన అక్రమ కట్టడాలను కూల్చివేసి, భవిష్యత్తులో అక్రమాలకు జరగకుండా ఉండేందుకు 4000 గజాల పార్కు స్థలం చుట్టూ కంచె నిర్మించడం జరిగింది. కాలనీవాసులు రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఏర్పడిన హైడ్రాకు మరియు రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పోచారంలో కాటన్ సెర్చ్ నిర్వహించిన పోచారం పోలీసులు



**పోచారం అక్టోబర్ 31 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని ఎల్ఐజి కాలనీలో కాటన్ సెర్చ్ డిసిపి పద్మజ ఆధ్వర్యంలో నిర్వహించిన పోచారం పోలీసులు. పాత్రికేయ మిత్రులతో డిసిపి పద్మజ మాట్లాడుతూ కాటన్ సెర్చ్ లో 20 పైగా టూ వీలర్ వెహికల్ లని, మద్యం సీసాలు 50.5 లీటర్ల మద్యం( బీర్, లిక్కర్ )సిజ్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కాటన్ సర్చ్ లో ఏసిపి చక్రపాణి ఆధ్వర్యంలో 10 మంది ఇన్స్పెక్టర్లు, 20 మంది సబ్ ఇన్స్పెక్టర్లు, 120 మంది కానిస్టేబుల్ మరి హెడ్ కానిస్టేబుల్, ఎస్ ఓ టి, లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్, సిసిఎస్ శాఖల పోలీసులు పాల్గొన్నారు.

## కార్గో క్యాబిన్‌లో రెండో డ్రైవర్ నిద్ర



**నమస్తే హైదరాబాద్)** కర్నూలు బస్సు ప్రమాదం ఘటనపై విచారణ చేస్తున్న పోలీసులకు పలు ఆసక్తికర అంశాలు తెలుస్తున్నాయి. వి.కావేరీ ట్రావెల్ బస్సు మంటల్లో చిక్కుకున్న సమయంలో రెండో డ్రైవర్ శివనారాయణ బస్సు కింది భాగంలోని కార్గో క్యాబిన్‌లో నిద్రిస్తున్నట్లు తెలిసింది. చాలా బస్సుల్లో రెండో డ్రైవర్ అందులోనే పడుకుంటారని, అత్యవసరమైతే ప్రయాణికులను కూడా ఆ క్యాబిన్‌లోనే తరలిస్తారని వెలుగు చూసింది. పోలీసుల విచారణలో రెండో డ్రైవర్ పలు ఆసక్తి విషయాలు వెల్లడించాడు. ప్రమాద సమయంలో తాను కార్గో క్యాబిన్‌లో గాఢనిద్రలో ఉన్నట్లు, భారీ శబ్దం రావడంతో మెలుకువ వచ్చినట్లు చెప్పాడు. ముందుభాగంలో మంటలు చెలరేగిన సమయంలో కంగారుగా డ్రైవర్ లక్ష్మయ్య తన వద్దకు వచ్చినట్లు తెలిపాడు. తామిద్దరూ ఎంత ప్రయత్నించినా మంటలు అదుపులోకి రాలేదని, బస్సు కుడివైపు అద్దాలు పగులకొట్టి కొంతమంది ప్రయాణికులను బయటకు లాగామని వెల్లడించాడు. ఇతరులతో కలసి తాము చేసిన ప్రయత్నం వల్లే 27మంది ప్రయాణికులు ప్రాణాలతో బయట పడ్డారన్నాడు.మంత్రి భరత్‌కు చెక్ అందజేతప్రమాదంలో మృతి చెందిన 19మంది కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ.2లక్షల చొప్పున, గాయపడిన నలుగురికి రూ.50వేల చొప్పున వి.కావేరి ట్రావెల్స్ యాజమాన్యం ఆర్థిక సాయం అందజేసింది. ఈ మేరకు రూ. 40 లక్షల చెక్‌ను ఆ సంస్థ ప్రతినిధులు జిల్లా కలెక్టరేట్‌లో గురువారం మంత్రి టీజీ భరత్‌కు అందజేశారు. కాగా, ప్రమాదంలో మృతి చెందిన ఏపీ వాసులైన ఏడుగురు కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున పరిహారం అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబీకులు, గాయపడిన నలుగురి బ్యాంక్ ఖాతాలు తీసుకొని ప్రభుత్వానికి ప్రతిపాదన పంపించామని, ఒకటి రెండు రోజుల్లో వారి ఖాతాల్లో ఆర్థిక సాయం జమ అవుతుందని జిల్లా కలెక్టర్ ఏ.సిరి 'ఆంధ్రజ్యోతి'కి వివరించారు.నిబంధనలకు విరుద్ధంగా వి.కావేరీ బస్సు మార్పు బస్ కోడ్ నిబంధనలు ఉల్లంఘిస్తే జైలుకే: కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ నిబంధనలకు విరుద్ధంగా బస్సులలో మార్పులు చేస్తే నేరుగా జైలుకు పంపిస్తామని కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ హెచ్చరించారు. బస్ కోడ్ ఉల్లంఘిస్తూ సీటర్ బస్సులను స్లీపర్ బస్సులుగా మారిస్తే దోషులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గురువారం, ఢిల్లీలో ఓ వార్తా సంస్థతో మాట్లాడుతూ, కర్నూలు బస్సు ప్రమాదంపై స్పందించారు.

# ఖమ్మం జిల్లాలో సి.పి.ఎం నేత దారుణ హత్య



**నమస్తే హైదరాబాద్ :** ఖమ్మం జిల్లాలో దారుణ ఘటన చోటుచేసుకుంది. మధిర శాసనసభ నియోజకవర్గం చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో శుక్రవారం ఉదయం సిపిఎం సీనియర్ నేత సామినేని రామారావు ను అత్యంత పాశవికంగా గుర్తు తెలియని దుండగు లు హత్య చేశారు..
వివరాల్లోకి వెళ్తే.. సామినేని రామారావు రోజూ మాదిరి గానే శుక్రవారం మార్నింగ్ వాక్ కు వెళ్లారు. ఆ సమ యంలో మార్గమధ్యంలో ఆయన్ను అడ్డగించిన దుండగులు, పదునైన ఆయుధంతో గొంతుకోసి హతమార్చారు. రక్తపు మడుగులో పడివు న్న ఆయన్ను గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరు కున్నారు. పరిసరాలను పరిశీలించి, సాక్ష్యాధారాలను సేకరించే పనిలో పడ్డారు. హత్యకు గల కారణాలపై ఆరా తీస్తున్నారు.
ఈ హత్య వెనుక రాజకీయ లేదా వ్యక్తిగత కక్షలు ఏమైనా ఉన్నాయా? అనే కోణంలో దర్యాప్తు ప్రారం భించారు. ఈ ఘటనతో పాతర్లపాడు గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# శ్రావ్య ఆచూకీ లభ్యం..దమ్మన్నపేట లో విషాదం



**నమస్తే హైదరాబాద్ :** జనగాం జిల్లా జఫర్గఢ్ మండలం శంకర్ తండా సమీపంలో బైక్పై వెళ్తున్న ప్రేమజంట వాగు ఉద్ధృతికి కొట్టుకుపోయింది. చెట్టు కొమ్మ సాయంతో యువకుడు శివకుమార్ బయటపడగా, యువతి శ్రావ్య ఆచూకీ దొరకలేదు. ఎన్డిఆర్ఎఫ్ సిబ్బంది, పోలీసులు పడవల సాయంతో గాలింపు నిర్వహించి నేడు శంకర్ తండా సమీపంలోని కుంటలో ఆమె మృతదేహాన్ని గుర్తించారు. మృతురాలు వర్ధన్నపేట మండలంలోని దమ్మన్నపేట గ్రామానికి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను పరామర్శించిన సిపి



**నమస్తే హైదరాబాద్ :** హనుమకొండ జిల్లా ముల్కనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగినా రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ యం.జి.ఎం హాస్పటల్లో పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రమాదం జరిగిన తీరుపై పోలీస్ కమిషనర్ సంబంధిత అధికారులతో పాటు క్షతగాత్రులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా గాయపడిన క్షతగాత్రులకు అందిస్తున్న చికిత్స వివరాలను కూడా పోలీస్ కమిషనర్ సంబంధిత వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

# సర్ధార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి,

## ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా నివాలర్పించిన కాంగ్రెస్ నాయకులు







### ఏఎంసీ చైర్మన్ నరకుడు వెంకటయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, మహిళా మండల అధ్యక్షురాలు మరపట్ల అరుణ

**నమస్తే హైదరాబాద్ :** వర్ధన్నపేట నియోజక వర్గం, వర్ధన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అధ్వర్యంలో మాజీ ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ వర్ధంతి మరియు మాజీ ఉప ప్రధాని,మాజీ హెూమ్ మంత్రి సర్ధార్ వల్లబాయ్ పటేల్ జయంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఆ మహనీయుల చిత్ర పటాలకు మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి , వర్ధన్నపేట టౌన్ ప్రసిడెంట్ మైస సురేష్,ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య లు పూల దండలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపరేషన్ బ్లూ స్టార్ కారణంగా తన సిక్కు బాడీ గార్డ్ చేతిలో 1984 అక్టోబర్ 31 న ఇందిరా గాంధీ మరణించడం జరిగింది.బడుగు బలహీన వర్గాలు, దళితులతో పాటు మైనార్టీలంతా తమ అమ్మను కోల్పోయినట్టుగా బాధపడ్డారు .దేశాన్ని సమున్నతంగా నిలబెట్టిన దివంగత ప్రధాని ఇందిర చిరస్మరణీయురాలు. 1966 లో ఇందిరా గాంధీ ప్రధాన మంత్రి అయిన నాటికి దేశములో ఆర్థిక మాంద్యం,పారిశ్రామిక ఉత్పత్తుల పతనం,ఎగుమతులు తగ్గడం,ఆహార ధాన్యాల సంక్షోభం ఏర్పడ్డాయి. వీటితో పాటు బడ్జెట్ డేఫిసిట్ పెరగడం,విదేశీ ఆర్థిక సాయంపై ఎక్కువగా ఆధారపడటం వంటివే గాక 1962,1965 నాటి యుద్ధాలు, పాకిస్థాన్,చైనా కూటమి ఏర్పాటులో సైన్యం పై ఖర్చు పెంచడం వంటివి జరిగాయి వర్షాలు లేక కరువు ఏర్పడింది.ధరలు పెరిగాయి,పాలన ఖర్చులు తగ్గించుకోవడం వీలుపడలేదు అయినా యుద్ధ ప్రాతిపదికన ఆహార ధాన్యాలు సేకరించి ప్రజలకు పంచి, వారి ప్రాణాలను కాపాడగలిగారు.1970 లో అనేక దేశాలు ఆయిల్ సంక్షోభంలో కొట్టుమిట్టాడిన భారత్ ను మాత్రం ఆ సమస్య నుంచి ఇందిర కాపాడగలిగారు.అదేవిధంగా దేశములోని పేదరికాన్ని ప్రారదోలాడానికి గరిభి హేట్టావో , 20 సూత్రాల పథకం ప్రవేశ పెట్టడమే కాకుండా బ్యాంకులన జాతీయకరణ, రాజభరణాలు రద్దు చేసి ఆదుకున్న ఘనత ఇందిర గాంధీ గారిది.
సర్ధార్ వల్లబాయ్ పటేల్.
నిజాం మెడలు వంచి హైద్రాబాద్ సంస్థానాన్ని విముక్తం చేయడంతో పాటు 550 కి పైగా ,సంస్థానాలను దేశంలో విలీనం చేసిన ఉక్కు మనిషి 1948 సెప్టెంబర్ 13 న ఆపరేషన్ పోలో కింద భారత సైన్యం మేజర్ జనరల్ జె.ఎస్.చౌదరి నాయకత్వంలో వేగంగా హైదరాబాద్ వైపునకు మళ్ళింది నిజాం సైన్యం కనీసం పోరాటాన్ని కూడా చూపలేదు కేవలం నాలుగు రోజుల్లో నిజాం ఓటమిని ఒప్పుకొని లొంగిపోయారు. హైద్రాబాద్ రాష్ట్రాన్ని భారత్ లో పటేల్ విలీనం చేయించిన ధీరా శాలి.ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పోషాల వెంకన్నగౌడ్, కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు మరుపట్ల అరుణ, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకంతం, ఐనవోలు టెంపుల్ డైరెక్టర్ గుం టి కుమార స్వామి,భీమా నాయక్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బచ్చు గంగా ధర రావు,అంగోత్ నాను నాయక్,మాజీ కౌన్సిలర్లు సమ్మెట సుధీర్,తుమ్మల రవీందర్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాంపెల్లి యాదగిరి,ల్యాబర్తి,కొత్తపెల్లి, అంబేద్కర్ నగర్ ,ఇల్లంద గ్రామ పార్టీ ల అధ్యక్షులు చిదుముల్ల భాస్కర్,తాళ్ళపెల్లి యాదగిరి గౌడ్,సింగపురం ఎలియాస్,ఎద్దు రాజేంద్ర ప్రసాద్,మహిళా నాయకురాండ్లు పాక సుజాత,లింగం రజిత రెడ్డి,పెద్దబోయిన ఉపేంద్ర,గడ్డం సమ్మయ్య,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మల్లెపాక సమ్మయ్య,కర్ర శ్రీనివాస్ రెడ్డి,మరుపట్ల సాయికుమార్,దికొండ ఉపేందర్,గంగరాజు, లింగా రాజు,జోగు పరిశారములు,చిటూరి రాజు, భూక్యా మల్లు నాయక్,ఐత సుధాకర్,తుమ్మల కుమారస్వామి,మంద భాస్కర్, దొణికల మధు గౌడ్,బచ్చల స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల సంస్మరణ సభలను విజయవంతం చేయండి

### మాస్ లైన్ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి మంజు పెల్లి వీరన్న



**నమస్తే హైదరాబాద్ :** భారత విప్లవద్యమంలో తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించిన విప్లవ వీరులను స్మరించుకుంటూ సభలు నవంబర్ 1నుండి 7వరకు జరపాలని సిపిఐ(ఎంఎల్ )మాస్ లైన్ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న అన్నారు. పార్టీ రాష్ట్ర కమిటీ ముద్రించిన కరపత్రాన్ని నేడు తొర్రూర్ లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో పేదరికం,నిరుద్యోగం, ఆకలి చావులు,వలసలను నిర్వహించడానికి నూతన ప్రజాస్వామ్య విప్లవ లక్ష్యంగా సాగిన పోరాటాలలో అమూల్యమైన ప్రాణత్యాగాలు చేసిన వీరులను స్మరించాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన పాలక పార్టీలు ప్రజలకు ఇచ్చిన హామీలను, మోసపు వాగ్దానాలతో కాలం వెళ్ళదిస్తున్నారని అన్నారు. అవినీతి, అక్రమాలు, బంధుప్రీతి కుంభకోణాలు చేస్తూ ప్రజలపై సాగిస్తున్న అక్రమ పద్ధతులపై సమరశీల పోరాటాలు నిర్వహించాలని అన్నారు. దేశంలో మతోన్మాదం వికృత రూపం తీసుకొని కలిసిన మతాల మధ్య అపోహలు అనుమానాలతో మత ఘర్షణలను పెంపొందిస్తున్నారని అన్నారు. అట్టడుగు వర్గాలైన దళితులు ఆదివాసీలు గిరిజనులు బడుగు బలహీన వర్గాల ప్రజలపై సాగుతున్న పీడన దోపిడీ అణిచివేతల వ్యతిరేకంగా నేలకొరిగారని అన్నారు. వారి లక్షమైన నూతన ప్రజాస్వామిక విప్లవం ఈ దేశంలో విజయవంతమైన అప్పు వారి లక్షమైన నూతన ప్రజాస్వామిక విప్లవం ఈ దేశంలో విజయవంతమైనప్పుడే వారికి నిజమైన నిజమైన నివాళి అని అన్నారు. కేంద్రంలోని బిజెపి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సమరసిల పోరాటాలను తీవ్రతరం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో లక్షంయ్య యాకయ్య వెంకన్న చెంద్రయ్య సాయిలు వెంకటయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గోపాలపురం చెరువు కోత ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు







**నమస్తే హైదరాబాద్ :**గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 56వ డివిజన్ పరిధిలోని గోపాలపురం చెరువు కోత కారణంగా వివేక్ నగర్, అమరావతి నగర్, తదితర కాలనీలు నీట మునిగిన నేపథ్యంలో నేడు ఉదయం వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు. అధికారుల బృందంతో కలిసి క్షేత్రస్థాయిలో ఇంటి ఇంటికి తిరిగి,పరిశీలించారు.ఈ సందర్భంగా నీట మునిగిన ఇళ్లలో ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను స్వయంగా గమనించిన ఎమ్మెల్యే, ఇంట్లో ఉన్న వస్తువులు పూర్తిగా నాశనం కావడంతో పాటు సుమారు రెండు అడుగుల మేర బురద పేరుకుపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న దృశ్యాలను చూశారు.ఎమ్మెల్యే వెంటనే సంబంధిత అధికారులకు చెరువులోని నీటిని తక్షణం బయటకు పంపించే చర్యలు చేపట్టాలని, కాలనీలలో బురద తొలగింపు, చెత్త తొలగింపు, దుర్వాసన నివారణ చర్యలు వేగంగా చేపట్టాలని ఆదేశించారు. అలాగే ప్రభావిత కుటుంబాలకు అవసరమైన ఆహారం, తాగునీరు, ఔషధాలు మరియు తాత్కాలిక నివాస సదుపాయాలను అందించాలని సూచించారు. తదుపరి బాధితులను పరామర్శిస్తూ “ప్రజలు ఆందోళన చెందకూడదు. ప్రభుత్వం మీతో ఉంది. ప్రతి బాధిత కుటుంబానికి తగిన సహాయం అందేలా చర్యలు తీసుకుంటాం” అని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ సందర్శనలో మున్సిపల్ అధికారులు, స్థానిక నాయకులు, కార్పొరేటర్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా నివాలర్పించిన కాంగ్రెస్ నాయకులు



**నమస్తే హైదరాబాద్ :**ఈరోజు కాజీపేట బాపూజీ నగర్ 47 వ డివిజన్ మెయిన్ రోడ్డు అపోలో ఫార్మసీ ప్రక్కన "భారతరత్న" శ్రీమతి ఇందిరాగాంధీ 42 వ వర్ధంతి కార్యక్రమం రాణి రుద్రమదేవి యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు రుద్రమదేవి యువజన సంఘం గౌరవాధ్యక్షులు పసునూరి మనోహర్ హాజరై ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించినారు. అనంతరం జరిగిన వర్ధంతి కార్యక్రమానికి కాజీపేట మండల పెయింటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గబ్బెట యల్లేష్ అధ్యక్షత వహించగా..పసునూరి మనోహర్ మాట్లాడుతూ ఇందిరాగాంధీ ఈ దేశ తొలి మహిళా ప్రధానిగా భారతదేశానికి 20 సూత్రాల పథకం తీసుకొచ్చి బడుగు బలహీన వర్గాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ... పేదలకు భూములు పంచడం, ఇందిరమ్మ ఇండ్లు కట్టించడం, ప్రతి పేదవాడికి బ్యాంకుతో అనుసంధానం చేసిన మహనీయురాలు.

రాజ భరణాలను రద్దుచేసి బ్యాంకులను జాతీయంజాతీయం చేసిన మహానీయురాలు. భారత పాకిస్తాన్ యుద్ధంలో పాకిస్తాన్ ఓడించి ప్రపంచ దేశాలలోని గుర్తింపు తీసుకొచ్చిన మహానీయురాలు ఇందిరా గాంధీ అని అన్నారు..

ఇంకా ఈ కార్యక్రమంలో 47వ డివిజన్ అధ్యక్షులు షేక్ అజ్గర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఇప్ప శ్రీకాంత్, 47 వ డివిజన్ యూత్ అధ్యక్షులు కాలేశ్వరం వంశీనాథ్,రాణి రుద్రమదేవి యువజన సంఘం అధ్యక్షులు బాదావత్ రాము ప్రధాన కార్యదర్శి కొమురవెల్లి శ్రీనివాస్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు తమ్మిడి మానస మధు,తిరుపతి శ్రీనివాస్,ఎర్ర శ్రీనివాస్ నాగ మహేష్ కేశపోయిన రాము మైనార్టీ ప్రధాన కార్యదర్శి బిలాల్ గౌడెల్లి ప్రభాకర్, నాగరాజు ఆంటోనీ చరణ్ లక్ష్మణ్ బాలచందర్ రాణి రుద్రమదేవి సంఘ సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఇందిరా గాంధీ గారికి నివాళులర్పించినారు అనంతరం పండ్లు పంపిణీ చేయడం జరిగింది.

# సీఎం కి స్వాగతం పలికిన వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు

## వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు












**నమస్తే హైదరాబాద్ :** మొంథా తుఫాన్ ప్రభావం తో ఇటీవల భారీ వర్షాలు, వరదలతో తీవ్రంగా దెబ్బతిన్న హనుమకొండ పట్టణ పరిసర ప్రాంతాలను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ తో పాటు ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు.

ముందుగా వరద ప్రభావిత ప్రాంతాలపై ఏరియల్ సర్వే నిర్వహించిన అనంతరం, హనుమకొండ చేరుకున్న ముఖ్యమంత్రి సమ్మయ్య నగర్, కాపువాడ, పోతన నగర్ తదితర ప్రాంతాలను సందర్శించి ప్రజలతో నేరుగా మాట్లాడారు. బాధితుల సమస్యలను ఆరా తీసి, ప్రభుత్వం అన్ని విధాల సహాయం అందిస్తుందని, ఎవరికీ ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. దెబ్బతిన్న రహదారులు, కల్వర్టులు, డ్రైనేజీలు, నాలాలను పరిశీలించి వెంటనే మరమ్మతు పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే పారిశుధ్య పనులను అత్యవసరంగా ప్రారంభించాలనీ, సహాయక చర్యలను మరింత వేగవంతం చేయాలని సూచించారు. అవసరమైన పునరావాసం, ఆహారం, వైద్య సేవలు సమయానికి అందేలా సమన్వయం చేయాలని సూచించారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఉమ్మడి వరంగల్ జిల్లా మంత్రులు ఎంపీలు, ఎమ్మెల్సీలు చర్చలు జరిపి, చేపట్టాల్సిన తక్షణ చర్యలపై పలు సూచనలు చేశారు.

తొలుత ముఖ్యమంత్రి ఇందిరా గాంధీ వర్ధంతి మరియు సర్దార్ వల్లభభాయి పటేల్ జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం హన్మకొండ కలెక్టర్ కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్న సమీక్ష సమావేశం నిర్వహించారు. భారీ వర్షాల ప్రభావంపై సమగ్రంగా సమీక్షించి, తక్షణ సాయంపై దిశానిర్దేశాలు జారీ చేశారు.

# కార్తీక మాస ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**నమస్తే హైదరాబాద్ :**పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన స్వయంభువు శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయం లో నిర్వహించనున్న కార్తీక మాస ఉత్సవాల పోస్టర్‌ను పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి హైదరాబాద్‌లోని తమ నివాసంలో ఆవిష్కరించారు. ఈనెల 5వ తేదీ బుధవారం ఆలయంలో కార్తీక పౌర్ణమి, గిరిప్రదక్షిణ, లక్ష దీపోత్సవం, అఖండ జ్యోతి దర్శనం వంటి విశిష్ట ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడనున్నాయి.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ:- కార్తీక మాసం భక్తి, శ్రద్ధ, ఆధ్యాత్మికతలకు ప్రతీక అని, పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయం ప్రాచీన వైభవాన్ని కలిగి ఉన్న పవిత్ర స్థలమని తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి దివ్యకృప పొందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు, పర్యవేక్షకులు కొత్తపల్లి వెంకటయ్య, ఆలయ అర్చకులు డివిఆర్ శర్మ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వాగ్దేవి కాలేజీలో విజయవంతంగా ముగిసిన అంతర్జాతీయ సదస్సు

**నమస్తే హైదరాబాద్ :** వరంగల్ జిల్లా బొల్లికుంట వాగ్దేవి ఇంజనీరింగ్ కా లేజీలో రెండు రోజులపాటు జరిగిన ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ రీసెంట్ ట్రెండ్స్ ఇన్ ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ అండ్ కంప్యూటింగ్ టెక్నాలజీ విజయవంతంగా ముగిసిందని సదస్సు నిర్వాహకులు, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సయ్యద్ ముస్తాక్ అహమ్మద్ తెలిపారు. ఈ సదస్సులో దేశ విదేశాల నుండి వచ్చిన పరిశోధకులు 256 పరిశోధన పత్రాలను సమర్పించారు. వానిజ్య, వ్యవసాయ రంగాల్లో కృత్రిమ మేధస్సు వినియోగం కాలుష్య రహిత స్మార్ట్ సిటీస్ సెన్సార్లెస్ వెహికిల్ కంట్రోల్ వంటి పరిశోధన పత్రాలు విశేష ఆకర్షణగా నిలిచాయి. ఈ పత్రాలు భవిష్యత్తు సాంకేతిక అభివృద్ధికి దారితీయగలవని నిపుణులు అభిప్రాయపడ్డారు.



# భారీ వర్షాల కారణంగా బైరాన్ పల్లి గ్రామంలో శిధిలమైన ఇళ్ళు






**నమస్తే హైదరాబాద్ :**మొంథా తుఫాను కారణంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలకు శిథిలమైన ఇల్లు వివరాల్లోకి వెళితే హసన్పర్తి మండల పరిధిలోని బైరాన్ పల్లి గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా బండి శంకరయ్య అనే రైతు ఇల్లు పూర్తిగా శిథిలమైంది ప్రమాదం జరిగిన సమయంలో ఇంటిలో ఎవరూ లేనందువలన ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు ఇంటిలో పత్తి బియ్యం మరియు ఇతర వస్తువులు ఉన్నాయి. ఈ ప్రమాదంలో సుమారు ఐదు లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగింది భాదితులు ఎం ఆర్ ఓ కు సమాచారం అందించి ఘటనా వివరాలు మరియు ఫోటోలు జతచేసి ప్రభుత్వ సహాయం కోసం దరఖాస్తు చేసుకున్నారు

# కబ్జాలపై ఉక్కుపాదం మోపాలి... సీఎం రేవంత్ స్ట్రాంగ్ వార్నింగ్




**నమస్తే హైదరాబాద్ :** వరంగల్ నగరంలో చెరువులు, నాళాల కబ్జాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కబ్జాదారులు ఎంతటి వారైనా వదలొద్దని హెచ్చరించారు. ఫ్లడ్ వాటర్ మేనేజ్‌మెంట్‌పై ఇరిగేషన్ శాఖ సంసిద్ధంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. అన్ని శాఖలు ఇరిగేషన్ శాఖతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయం లేక సమస్యలు పెరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. చెరువుల ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లోపై లెక్కలు పక్కాగా ఉండాలని ఆదేశించారు. ఇవాళ(శుక్రవారం) వరంగల్ జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో అధికారులకి కీలక ఆదేశాలు జారీ చేశారు సీఎం రేవంత్‌రెడ్డి.నాళాల కబ్జాపై ఉక్కుపాదం మోపాలని సీఎం వార్నింగ్ ఇచ్చారు. ఒక్కరి వల్ల వందల మంది ఆగం కావొద్దని సూచించారు. డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌పై ప్రత్యేక ప్రణాళిక ఉండాలని ఆజ్ఞాపించారు. ఇసుక మేటలు వేసిన పొలాల్లో ఎన్ఆర్ఈజీఎస్ కింద పనులు చేయాలని సూచించారు. ఇండ్లు కోల్పోయిన వాళ్ల లిస్ట్ సిద్ధం చేసి ఇండ్లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మున్సిపల్, ఇరిగేషన్ శాఖల మధ్య సమన్వయ లోపంతోనే ముంపు తీవ్రత పెరిగిందని చెప్పుకొచ్చారు. మరోసారి ఇలాంటి ఘటన జరుగకుండా చూసుకోవాలని, వరద ప్రభావంపై పూర్తి నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో అధికారులు విజిట్ చేయాలని హుకుం జారీ చేశారు సీఎం రేవంత్‌రెడ్డి.వరంగల్‌లో నాలాలు, చెరువుల కబ్జాలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. వరంగల్‌లో మున్సిపల్, ఇరిగేషన్ శాఖల మధ్య సమన్వయం ఎందుకు లేదని ప్రశ్నించారు. వరంగల్ స్మార్ట్ సిటీ పథకంలో పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని ఆజ్ఞాపించారు. స్మార్ట్ సిటీ పథకంలో ఇంకా నిధులు అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. స్మార్ట్ సిటీలో చేయాల్సిన పనులపై ప్రత్యేక నివేదిక తయారు చేయాలని ఆదేశించారు. ఎక్కడా పనులు ఆపే ప్రసక్తి ఉండొద్దని ఆజ్ఞాపించారు. క్షేత్రస్థాయిలో ఒక కో-ఆర్డినేషన్ కమిటీ వేసుకుని పనిచేయాలని సూచించారు. వాతావరణ మార్పులతో క్లౌడ్ బరస్ట్ అనేది నిత్యకృత్యమైందని.. దీనికి శాశ్వత పరిష్కారం దిశగా ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆదేశించారు. అధికారులు నిర్లక్ష్యం వదలండి.. క్షేత్రస్థాయికి వెళ్లాలని హుకుం జారీ చేశారు. కలెక్టర్లు ఫీల్డ్ విజిట్స్ చేయాల్సిందేనని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

# 51 లక్షల టన్నుల ధాన్యం కొంటాం: నాదెండ్ల




**నమస్తే హైదరాబాద్ :** రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా 51 లక్షల టన్నులు ధాన్యం కొనుగోలు చెయ్యాలని నిర్ణయించుకున్నాం' అని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. తుఫాన్ కారణంగా పంటలు దెబ్బతిన్న రైతులను పరామర్శించిన అనంతరం గురువారం గుంటూరు జిల్లా తెనాలిలో ఆయన విలేకరులతో మాట్లాడారు. 'ధాన్యం క్వింటాల్‌కు రూ.2,369 చొప్పున మద్దతు ధర ఇస్తాం. రైతు నుంచి కొనుగోలు చేసిన 48 గంటల్లోనే కచ్చితంగా డబ్బు వారి ఖాతాలో జమ చేసేలా మార్పులు చేశాం. ఈ క్రాప్ నమోదు చేసుకున్న ప్రతి కౌలు రైతుకు నష్టపరిహారం కచ్చితంగా అందుతుంది. పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రత్యేక అవసరాల వారికి నిత్యావసరాలు ఇవ్వాలని దివ్యాంగులు విజ్ఞప్తి చేశారు. విషయాన్ని సీఎం దృష్టికి తీసుకువెళతాను' అని మంత్రి మనోహర్ తెలిపారు.

# సినిమా



## డీప్ ఫేక్, సైబర్ నేరాలకు భయపడాల్సిన అవసరం లేదు.

భారతదేశ ఉక్కు మనిషి, అఖండ భారత్ నిర్మాత సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని, దేశవ్యాప్తంగా ' (జాతీయ ఐక్యతా దినోత్సవం)గా జరుపుకుంటున్న సందర్భంగా, హైదరాబాద్ సిటీ పోలీస్లు ఈరోజు (అక్టోబర్ 31న) ఉదయం 'రన్ ఫర్ యూనిటీ' ని ఘనంగా నిర్వహించారు. ఈ రన్ ముఖ్యంగా పీపుల్స్ ప్లాజా, నెక్లెస్ రోడ్, హైదరాబాద్‌తో పాటు సిటీ పోలీస్ పరిధిలోని ఏడు జోన్లలో ఘనంగా నిర్వహించారు. భారతదేశ రాజకీయ ఏకీకరణలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన అద్భుతమైన కృషిని స్ఫూర్తిగా తీసుకుని, దేశ సమైక్యత, సమగ్రత మరియు భద్రతకు కట్టుబడి ఉన్నామని ఈ కార్యక్రమం ద్వారా మరోసారి చాటి చెప్పడం జరిగింది. ఈ 'రన్ ఫర్ యూనిటీ' లో సుమారు 5000 మంది పౌరులు, రన్నర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా.. అలాగే శివధర్ రెడ్డి, ఐపీఎస్ (డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, తెలంగాణ)లు హాజరయ్యారు. వీరితో పాటు సందీప్ శాండిల్య (రిటైర్డ్ ఐపిఎస్, డైరెక్టర్ ఈగల్),యం.యం. భగవత్ ఐపిఎస్, (అడిషినల్ డిజిపి ఎల్. అండ్ ఓ తెలంగాణ), వి.సి. సజ్జనార్ (కమిషనర్ ఆఫ్ పోలీస్, హైదరాబాద్), తఫ్సీర్ ఇకుబాల్ ఐపిఎస్( జాయింట్ సిపి లా ఆండ్ ఆర్డర్), డి. జోయల్ డెవిస్ ఐపిఎస్( జాయింట్ సిపి ట్రాఫిక్), కె. శిల్పావళ్ళి ఐపిఎస్( డిసిపి సెంట్రల్ జోన్), కె. అపూర్వారావు ఐపిఎస్( డిసిపి స్పెషల్ బ్రాంచ్), ధార కవిత (డిసిపి, సైబర్ క్రైమ్), లావణ్య నాయక్ జాదవ్ (డిసిపి, వుమెన్ సేఫ్టీ) ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ.. " ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉంది. సర్దార్ వల్లభాయ్ పటేల్ ధృడ సంకల్పం, ఆయన విజన్, కార్యదీక్షత, ధైర్యం%ౌ% ఇవన్నీ మనకు ఆదర్శనీయం. అటువంటి మహానుభావుడి జయంతి రోజున 'ఏక్తా దివస్' నిర్వహించడం ఆయనకు మనం ఇస్తున్న గొప్ప గౌరవం. 560 ముక్కలైన దేశాన్ని ఒక్కటి చేసిన గొప్ప వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్. మన దేశం 'వన్ నేషన్'గా ఉందంటే అది పటేల్ గారు మనకు అందించిన ఒక గొప్ప వరం. ఈ మహత్తర కృషికి మనం ఆయనకు ఎప్పుడూ కృతజ్ఞతతో ఉండాలి. ఆయన ఇచ్చిన 'యూనిటీ ఇన్ డైవర్సిటీ' (భిన్నత్వంలో ఏకత్వం) అనే సందేశాన్ని స్ఫూర్తిగా తీసుకుని, ఇలా ఒక ర్యాలీ చేయడం ఇప్పుడున్న యువతకు, భావితరాలకు గొప్ప ప్రేరణ" అని అన్నారు. "డీప్ ఫేక్ అంశాన్ని ఇప్పటికే పోలీసుల దృష్టికి తీసుకెళ్లాను. డీజీపీ, సీపీ సజ్జనార్ ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకున్నారు. ఎవరూ డీప్ ఫేక్, సైబర్ నేరాలకు భయపడాల్సిన అవసరం లేదు. దీనిపై ఒక చట్టం తీసుకువచ్చేలా ప్రయత్నం చేస్తున్నారు. అది జరగాలని కోరుకుంటున్నాను. దీంతో సామాన్యులకు సైతం రక్షణ కలిగిస్తారు. ఈ విషయంలో సామాన్యులు భయపడాల్సిన అవసరంలేదు" అని అన్నారు చిరు.

శ్రీ వి.సి. సజ్జనార్ మాట్లాడుతూ.. యవత సర్దార్ వల్లభాయ్ పటేల్ ను ఆదర్శంగా తీసుకుని మంచి సమాజ నిర్మాణం కోసం పాటుపడాలని తెలిపారు. సైబర్ నేరాల విషయంలో ప్రజలు ఆందోళన చెందవద్దు. ముఖ్యంగా, 'డీప్ ఫేక్' అంశాన్ని సీరియస్‌గా తీసుకుని సైబర్ నేరస్థుల మూలాలపై దృష్టి సారించాము. పిల్లలు 5,000 ,10,000 కోసం సైబర్ నేరస్థులకు మ్యూల్ అకౌంట్స్ ఇవ్వడం వల్ల వారు చట్టపరమైన ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉంది. కాబట్టి జాగ్రత్తగా ఉండాలి అని అన్నాపు, ఈ కార్యక్రమములో హైదరాబాదు సిటీ పోలీసు అధికారులు, సిబ్బంది అందరు పాల్గొన్నారు.





## తప్పక తెలుసుకోండి..

ప్రపంచవ్యాప్తంగా టీ, కాఫీ రోజువారీ జీవితంలో ఒక భాగమైపోయాయి. అవి మెంటల్ రిలీఫ్ , ఉల్లాసం కోసం ఎక్కువగా తాగుతుంటారు. రోజుకు ఐదారుసార్లు తాగితే కానీ కొందరికీ మనశ్శాంతి ఉండదు. అయితే ఇవి మనకు తక్షణ ఆనందాన్ని ఇచ్చినప్పటికీ.. క్రమంగా శరీరాన్ని డీహైడ్రేట్ చేస్తాయనే విషయం చాలా మందికి తెలియదు. అందుకే టీ లేదా కాఫీ తాగేటప్పుడు లేదా తర్వాత నీరు త్రాగడం చాలా ముఖ్యం. ఈ విషయంలో నిపుణులు ఏమి చెబుతున్నారో చూద్దాం.ఎప్పుడు నీరు తాగాలి?

నిపుణుల ప్రకారం.. టీ లేదా కాఫీ తాగే ముందు లేదా తర్వాత మీరు ఎప్పుడైనా నీరు త్రాగవచ్చు. కానీ ముఖ్యంగా టీ లేదా కాఫీ తాగిన తర్వాత నీరు త్రాగడం చాలా ముఖ్యం. కాఫీ లేదా టీ తాగిన వెంటనే నీరు తాగడం వల్ల అనేక చిన్న, ఇబ్బంది పెట్టే ఆరోగ్య సమస్యలను సమర్థవంతంగా నివారించవచ్చని వివరించారు. టీ, కాఫీ తర్వాత నీళ్లు తాగడం వల్ల కలిగే 5 ప్రధాన ప్రయోజనాలు:

డీహైడ్రేషన్‌ను నివారించడం

టీ %-% కాఫీలలో కెఫిన్ ఉంటుంది. ఇది డీహైడ్రేషన్‌కు దారితీసే అవకాశం ఉంది. టీ లేదా కాఫీ తాగిన తర్వాత నీరు త్రాగడం వల్ల శరీరం కోల్పోయిన తేమ, ద్రవ సమతుల్యతను తక్షణమే పునరుద్ధరించడానికి సహాయపడుతుంది. ఇది రోజంతా చురుకుగా, శక్తివంతంగా ఉండటానికి దోహదపడుతుంది.

దంతాలపై మరకలు ఉండవు

టీ లేదా కాఫీ తాగే అలవాటు ఉన్నవారి దంతాలు క్రమంగా పసుపు రంగులోకి మారుతుంటాయి. ఈ పానీయాలలో ఉండే కెఫిన్, టానిన్లు దంతాల ఉపరితలంపై రుకుపోవడం దీనికి కారణం. అయితే టీ లేదా కాఫీ తర్వాత వెంటనే నీరు త్రాగడం వల్ల దంతాల ఉపరితలాన్ని నీరు శుభ్రపరుస్తుంది. తద్వారా మరకలు ఏర్పడే ప్రభావాన్ని గణనీయంగా తగ్గిస్తుంది.

కావిటీలను నివారించడం

టీ, కాఫీలో సాధారణంగా చక్కెర ఉంటుంది. ఈ చక్కెర దంతాలకు అంటుకుని, బ్యాక్టీరియా పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. ఇది క్రమంగా కావిటీలకు దారితీస్తుంది. తాగే నీరు ఈ చక్కెరను కడిగివేసి, కావిటీల నుండి మీ దంతాలను రక్షిస్తుంది.

దుర్వాసన నుండి ఉపశమనం

టీ లేదా కాఫీ తాగిన తర్వాత చాలా మందికి నోటి దుర్వాసన వస్తుంది. ఎందుకంటే కెఫిన్ లాలాజల ఉత్పత్తిని తగ్గిస్తుంది. ఇది నోటిలో బ్యాక్టీరియా పెరుగుదలకు అనువైన వాతావరణాన్ని సృష్టిస్తుంది. నీరు త్రాగటం లాలాజల స్థాయిలను సాధారణ స్థితికి వచ్చి.. నోటిని శుభ్రంగా ఉంచుతుంది.. తద్వారా దుర్వాసనను తొలగిస్తుంది.

అసిడిటీని తగ్గించడం

కొంతమంది టీ లేదా కాఫీ తాగిన తర్వాత తరచుగా గుండెల్లో మంట లేదా అసిడిటీతో బాధపడుతుంటారు. దీనికి కారణం టీ, కాఫీ రెండూ కొంచెం ఆమ్లంగా ఉండటమే. ప్రత్యేకించి వీటిని ఖాళీ కడుపుతో లేదా పెద్ద పరిమాణంలో తీసుకున్నప్పుడు అసిడిటీ పెరుగుతుంది. ఆ తర్వాత నీరు త్రాగడం వల్ల కడుపులోని ఆమ్లాన్ని సమతుల్యం చేయవచ్చు.

ఈ సమస్యలన్నింటినీ నివారించి, నోటి ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవడానికి, హైడ్రేటెడ్‌గా ఉండటానికి టీ లేదా కాఫీ తాగిన వెంటనే నీరు త్రాగడాన్ని అలవాటు చేసుకోవడం చాలా ఉత్తమమని నిపుణులు సూచిస్తున్నారు.



## నెల పాటు పూర్తిగా అన్నం తినడం మానేస్తే ఏం జరుగుతుందో తెలుసా?

మనలో చాలామందికి అన్నం తినందే రోజు గడవదు. రోజుకు మూడు పూటలూ అన్నం తినే వారు ఉన్నారు. కానీ చాలా మంది తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి అన్నం తినకుండా ఉండటానికి ప్రయత్నిస్తున్నారు. అవును.. కొంతమంది రోజుకు ఒకసారి మాత్రమే అన్నం తింటారు. మరికొందరు అసలు అన్నమే ముట్టుకోరు. కాబట్టి ఇలా అన్నం మానేస్తే ఆరోగ్యం మెరుగుపడుతుందా, ఇది నిజంగా ప్రయోజనకరంగా ఉంటుందా అని చాలా మందికి సందేహం రావచ్చు. అయితే ఓ నెల పాటు అన్నం తినడం పూర్తిగా మానేస్తే శరీరంలో ఎలాంటి మార్పులు జరుగుతాయో ఇక్కడ తెలుసుకుందాం..

ఆకలి, చిరాకు

మన శరీరానికి త్వరగా శక్తినిచ్చే ప్రధాన వనరులలో అన్నం ఒకటి. మీరు అకస్మాత్తుగా అన్నం తినడం మానేస్తే, మీ శరీరం ఈ మార్పుకు అలవాటు పడటానికి కొంత సమయం పడుతుంది. మొదటి కొన్ని రోజుల్లో, మీకు ఆకలి పెరగడం, బలహీనత లేదా కొద్దిగా చిరాకు అనిపించవచ్చు. అందువల్ల, అన్నం బదులుగా మిల్లెట్, బార్లీ, క్వినోవా, గుమ్మడి గింజలు వంటి ఇతర ధాన్యాలను మీ ఆహారంలో చేర్చుకోవడం మంచిది.

బరువు తగ్గడంఅన్నం కార్బోహైడ్రేట్లతో సమృద్ధిగా ఉంటుంది. సులభంగా జీర్ణమవుతుంది. మీరు అన్నం తినడం మానేస్తే, మీ శరీరానికి తక్కువ కేలరీలు లభిస్తాయి. ఫలితంగా ఇది బరువు తగ్గడానికి దారితీస్తుంది. బరువు తగ్గాలనుకునే వారు అన్నం తీసుకోవడం తగ్గించవచ్చు.

## 20 బంతుల్లోనే..

ఇంగ్లాండ్‌తో జరిగిన ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో అద్భుతంగా రాణించిన రిషబ్ పంత్ గాయంతో రెస్ట్ మోడ్‌లోకి వెళ్లాడు. ఈ క్రమంలో ఇండియా ఏ కెప్టెన్‌గా రీఎంట్రీ ఇచ్చిన రిషబ్ పంత్.. దక్షిణాఫ్రికా ఏతో జరిగిన తొలి అనధికారిక మ్యాచ్‌లో దారుణంగా విఫలమయ్యాడు. అంటే, 99 రోజుల తర్వాత తిరిగి వచ్చిన పంత్ కేవలం 20 బంతుల్లోనే ఔటయ్యాడు. ఓపెనర్ ఆయుష్ మాత్రే అర్ధ శతంక మాత్రమే చేయగలిగాడు. మరే ఇతర బ్యాట్స్‌మెన్స్ కూడా చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఆడలేకోయారు. ఇది పర్యాటక జట్టుకు మొదటి ఇన్నింగ్స్‌లో 75 పరుగుల ఆధిక్యాన్ని ఇచ్చింది.నిరాశపరిచిన రిషబ్ పంత్..ఇంగ్లాండ్‌తో జరిగిన నాల్గవ టెస్ట్‌లో బ్యాటింగ్ చేస్తున్నప్పుడు టీమ్ ఇండియా వెటరన్ వికెట్ కీపర్-బ్యాట్స్‌మన్ రిషబ్ పంత్ గాయపడ్డాడు. ఆ తర్వాత దాదాపు మూడు నెలలు ఆటకు దూరంగా ఉన్నాడు. అక్టోబర్ 30న బెంగళూరులో ప్రారంభమైన దక్షిణాఫ్రికా ఏతో జరిగిన మొదటి అనధికారిక మ్యాచ్‌లో అతను తిరిగి మైదానంలోకి అడుగుపెట్టాడు.

దక్షిణాఫ్రికా 'ఏ' తొలి ఇన్నింగ్స్‌లో 309 పరుగులకు ఆలౌట్ అయింది. మ్యాచ్ రెండో రోజు ఇండియా 'ఏ' తొలి ఇన్నింగ్స్‌లో రిషబ్ పంత్ బాగా రాణిస్తాడని భావించారు. కానీ, అతను 20 బంతుల్లో రెండు ఫోర్లతో సహా 17 పరుగులు మాత్రమే చేసి 234 పరుగుల వద్ద ఔటయ్యాడు. ఇండియా 'ఏ' తొలి ఇన్నింగ్స్‌లో 234 పరుగులకు ఆలౌట్ అయింది. ఆతిథ్య జట్టు తరపున ఆయుష్ మాత్రే మాత్రమే హాఫ్ సెంచరీ చేశాడు.ఆయుష్ మాత్రే అద్భుతమైన ఇన్నింగ్స్..

ఇండియా ఏ ఓపెనర్లు ఆయుష్ మాత్రే , సాయి సుదర్శన్ జట్టుకు అద్భుతమైన ఆరంభాన్ని అందించారు. వీరు మొదటి వికెట్‌కు 90 పరుగులు జోడించారు. ఈ సమయంలో ఆయుష్ వేగంగా పరుగులు సాధిస్తూ, 76 బంతుల్లో 10 ఫోర్లతో 65 పరుగులు చేశాడు. సాయి సుదర్శన్ 94 బంతుల్లో 3 ఫోర్లతో 32 పరుగులు చేశాడు. ఆయుష్ బదోని 47 బంతుల్లో 5 ఫోర్ల సహాయంతో 38 పరుగులు చేశాడు. ఇతర బ్యాట్స్‌మెన్స్ ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయారు. ప్రేనేలన్ సుబ్రాయెన్ 5 వికెట్లు పడగొట్టి అత్యధిక వికెట్లు పడగొట్టాడు. ఇండియా ఏ కెప్టెన్ రిషబ్ పంత్ అద్భుతమైన ఫస్ట్ క్లాస్ రికార్డును కలిగి ఉన్నాడు.

ఫస్ట్ క్లాస్‌లో పంత్ ప్రదర్శన..

ఇండియా ఏ కెప్టెన్ రిషబ్ పంత్ ఇప్పటివరకు 73 ఫస్ట్-క్లాస్ మ్యాచ్‌లు ఆడాడు. 66 ఇన్నింగ్స్‌లలో, అతను 47.06 సగటుతో 5365 పరుగులు చేశాడు. వాటిలో 13 సెంచరీలు, 27 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. రెండవ ఇన్నింగ్స్‌లో అతని నుంచి బలమైన ప్రదర్శన కోసం జట్టు ఆశిస్తుంది.



## ఫలించని అభిషేక్ పోరాటం..

ఆస్ట్రేలియాతో జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో భారత జట్టు 4 వికెట్ల తేడాతో ఓడిపోయింది. శుక్రవారం మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 13.2 ఓవర్లలో 6 వికెట్లకు 126 పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది. టాస్ ఓడిన తర్వాత బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు పేలవమైన ఆరంభం లభించింది. శుభ్‌మాన్ గిల్ (5 పరుగులు), సంజు సామ్సన్ (2 పరుగులు), తిలక్ వర్మ (0), సూర్యకుమార్ యాదవ్ (1 పరుగు) తీవ్రంగా నిరాశ పరిచారు.హర్షిత్ రాణాతో కలిసి అభిషేక్ శర్మ హాఫ్ సెంచరీ భాగస్వామ్యం నెలకొల్పి భారత్ స్కోరును 100 దాటించారు. అభిషేక్ 37 బంతుల్లో 68 పరుగులు చేశాడు. అతని అవుట్ తర్వాత, భారత్ 18.4 ఓవర్లలో 125 పరుగులకే ఆలౌట్ అయింది. తొమ్మిది మంది బ్యాట్స్‌మెన్స్ రెండంకెల స్కోరును చేరుకోలేకపోయారు. ఆస్ట్రేలియాకు చెందిన జోష్ హాజిల్‌వుడ్ మూడు వికెట్లు పడగొట్టాడు. జేవియర్ బార్ట్‌లెట్, నాథన్ ఎల్లిస్ చెరో రెండు వికెట్లు పడగొట్టాడు. స్టోయినిస్ ఒక వికెట్ తీసుకున్నాడు. ఇద్దరు బ్యాట్స్‌మెన్ రనౌట్ అయ్యారు. ఇక మూడో మ్యాచ్ నవంబర్ 2న హొబార్ట్‌లో జరగనుంది.ఆస్ట్రేలియా: ట్రావిస్ హెడ్, మిచెల్ మార్ష్ (కెప్టెన్), జోష్ ఇంగ్లిస్, టిమ్ డేవిడ్, మిచెల్ ఓవెన్, మార్కస్ స్టోయినిస్, మాథ్యూ షార్ట్, జేవియర్ బార్ట్‌లెట్, నాథన్ ఎల్లిస్, మాట్ కున్‌హెమన్, జోష్ హేజిల్‌వుడ్.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..